# మార్చబడిన మనిషి

## దేపల్లె యాదగిరి

''ఏంటే! వయాపైసా కట్నం లేకుండా మీ కూతుర్ని పెళ్లి చేసుకుంటానన్నాడా?'' మీనాక్షమ్మ చెప్పింది. అప్పటివరకూ అమితాశక్తితో విన్న చుట్టుప్రక్కల అమ్మలక్కలలోని అనసూయమ్మ మొహం నిండా ఆశ్చర్యాన్ని నింపుకుని అంది.

''అవునండీ! అబ్బాయి చాలా అందగాడు. పైగా నెలకు రెండు వేల పైచిలుకు జీతం కూడా. ఇలాంటి సంబంధం దొరకడం అంతా ఆ దైవ నిర్ణయం'' అంది. తన కూతురు అదృష్టానికి సంబర పడిపోతున్న మీనాక్షమ్మ.

''ఏంటోనండీ! నాకీ సంబంధం మీద బోల్డు అనుమానాలు వస్తున్నాయి'' అంది అమ్మలక్కలలోని ఇంకో ఆవిడ.

''నాకూ చాలా అనుమానాలు కల్గుతున్నాయండీ! ఈ రోజుల్లో ఇంత ఆదర్శవంతులు వుంటారంటేనే నమ్మలేకపోతున్నాను'' అంది మరో ఆవిడ. ఇదే మంచి అవకాశంగా తోచిన అనసూయమ్మ ''ఏంటోనండీ! మొన్నీమధ్య మా చుట్టాలలోని అమ్మాయికి లక్షరూపాయల కట్నం, ఆర్భాటంగా పెళ్లి జరిపి అత్తారింటికి పంపిస్తే, రెండు వారాలు తిరక్కముందే పెళ్ళికూతురు ఏడుస్తూ తల్లి దగ్గరికి చేరింది. తరువాత తెలిసింది పెళ్లి కొడుక్కి ''మగతనం లేదని'' అని చేతులు దులుపుకుంది చెప్పదలచుకున్నది చెప్పేసినట్టు. ఈ మాటలలోని ఆంతర్యాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న మీనాక్షమ్మను జాలిగా చూస్తున్న మరొకావిడ ''అంత భారీ కట్నం ఇచ్చి ఆర్భాటంగా పెళ్లి జరిపిస్తేనే అలాగుంటే మరి అసలు కట్నమే వద్దంటున్న ఈ అబ్బాయినెలానండీ నమ్మేది'' అంది.

ఈ మాటలు మీనాక్షమ్మకు తగలాల్సినచోటే తగిలాయి.

* * * * * *

''ఏంటే కవితా నీవనేది! నీ మాటల్ని మేము నమ్మాలంటావు అంతేగా?'' అంది కవిత మాటల్ని అప్పటివరకూ విన్న మిత్రబృందంలోని నీరజ.

''అవునే, నమ్మండీ, నమ్మకపోండి అబ్బాయి మాత్రం అందంగా, చలాకీగా, నా కలల రాజుగా వున్నాడు. అందుకనే ఈ సంబంధాన్ని ఓకే చేశాము. మా మమ్మీ డాడీలకు కూడా ఈ సంబంధం చాలా బాగా నచ్చింది'' అంది కవిత తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ.

''ఏమోనే! నీవంటున్నట్టు అందం,చలాకీతనం, నెలకు రెండు వేలకుపైగా సంపాదన ఉన్న ఏ మగాడూ వయాపైసా కట్నం లేకుండా ఈరోజుల్లో ఎలాంటి అందగత్తెనైనా పెళ్లి చేసుకోడు. నీ మాటలు చూస్తుంటే 1991లో పెద్ద జోక్ ఇదేనేమోననిపిస్తుంది'' అంది మిత్ర బృందంలోని ఒకఅమ్మాయి.

''ఇదంతా వింటుంటే నాకో అనుమానం వస్తుందే'' మిత్రబృందాన్ని ఉద్దేశించి అంది నీరజ.

ఆ అనుమానాన్ని కొంత వరకు అర్థం చేసుకున్న మిత్రబృందం ''అదేంటో చెప్పేదువే'' అన్నారు కోరస్‌గా.

ఇదే అదునుగా తోచిన నీరజ ''ఇన్ని అర్హతలున్న ఆ పెళ్లి కొడుక్కి అసలైన ''ఆ'' అర్హత వుందంటారా? ఉన్నట్లయితే వయాపైసా సంపాదన లేని పోకిరీ వెధవలు సైతం నాకు యాభైవేలు కట్నం కావాలి, స్కూటర్ కావాలి, అది కావాలి, ఇది కావాలి అని గొంతెమ్మ కోర్కెలు కోరుతున్న ఈ రోజుల్లో ఇంతటి ఆదర్శవంతులు వుంటారంటారా? నిజంగా అతనికి మెంటల్ ఎఫెక్ట్ అయినా అయిుండాలి, లేకుంటే.అసలైన ''ఆ'' అర్హతనయినా కరువయిుండాలి'' అంది తన అనుమానాన్ని వ్యక్తపరుస్తూ. నీరజ మాటలు విన్న కవితలో తుఫాను ప్రారంభమయింది. దాన్ని మరింత ఉధృతం చేస్తున్నట్లుగా మిత్ర బృందం కావ్‌గా అయిపోయి కవితవైపు జాలిగా చూడసాగారు.

మౌనం అర్థామోదానికి చిహ్నం. అది తెలిసిన కవిత తన శక్తినంతా కూడగట్టుకుంటూ కోపంగా'' ఏంటే మీరంతా అనేది, ఏదో స్నేహితురాళ్ళు కదా అని సంబంధం గురించి చెబితే ఇలా అవమానిస్తారా?'' అని అక్కడ్నుంచి కోపంగా లేచింది. కానీ ఆ తర్వాత చాలాసేపు ఆలోచించిన ఆమె ఈ సంబంధాన్ని తిరస్కరించాలన్న నిర్ణయంతీసుకుంది.

* * * * * *

''ఏంటి మీనాక్షీ నివనేది!?'' ఆమె చెప్పింది విన్న రఘువాధరావు ఆశ్చర్యంగా తిరిగి ప్రశ్నించాడు. ''అవునండీ నాకీ సంబంధం మీద సదాభిప్రాయం లేదు'' అంది.

''నీకేమయినా పిచ్చిపట్టిందా ఈ ఏదుపేదో విన్నవే ఏదుస్తే కాదని చెప్పేవాళ్లం కదా! విన్నేమో అబ్బాయి అందంగా వున్నాడు. పైగా నయాపైసా కట్నం లేదు ఒప్పేసుకోండి, ఒప్పేసుకోండి అని బలవంతపెట్టిన మన్వే ఒక్కరోజులో ఇలా మారితే ఎలా? పైగా అమ్మాయి కూడా ''అబ్బాయి నచ్చాడు'' అన్నది. ఇప్పుడు అదేమంటుంది మరి'' అన్నాడు అసలు విషయం తెలియని ఆయన. అప్పుడే బయటి గుమ్మందాటి లోపలికి వస్తున్న కూతురు కవిత వీళ్ల సంభాషణ విని ''అవును నాన్నా నేను అమ్మ మాటలతో ఏకీభవిస్తున్నాను. నాకూ ఈ సంబంధం యిష్టం లేదు. ఏదో మీకు కట్నం బాధ తప్పుతుంది కదా అని ఒప్పుకున్నాను'' అంది. ఆమె మనసులో ఇందాక తన స్నేహితురాళ్ల న్న మాటలే మెదులుతున్నాయి. 'ఏ కారణం చేత నయినా కానీ అమ్మ ఈ సంబంధం ఒద్దంటుంది. అది చాలు తనకు ఇందాకట్నుంచే ఈ విషయంలో అమ్మను ఎలా ఒప్పించాలా అని ఆలోచిస్తూ వచ్చింది తను. కానీ అమ్మ కూడా దీనికి విముఖురాలే. కావడంతో తనకు తిరస్కరించడానికి పెద్ద కష్టం కాలేదు!' మనసులో అనుకుంది కవిత.

కూతురి మాటలు విన్న తల్లి దండ్రులిద్దరూ స్థాణువులైపోయారు ముందుగా తేరుకున్న రఘునాధరావు మాత్రం ''సరే మీయిష్టం'' అని మాత్రం

అనగలిగాడు.

★ ★ ★ ★ ★ ★

వారం రోజుల తరువాత—

హడావిడిగా ఆఫీసుకు బయలుదేరుతున్న 'పోస్ట్' అన్న అరుపు వినిపించడంతో వెళ్లి లెటర్ అందుకుని చదవడానికని కవర్ చించుతూ... కుర్చీలో కూర్చున్నాడు.

మాటర్ ఎక్కువ లేదు.

స్రుజన్ గారికి,

"మాకు కూతురి పెళ్లి ఇప్పట్లో చేయాలని లేదు. మిమ్మల్ని ఇబ్బంది పెడుతున్నందుకు క్షమించండి!"

ఇట్లు
రఘునాథ రావు

మాటర్ చదివిన స్రుజన్ సహజంగానే ఆశ్చర్యపోయాడు. తరువాత 'పోనీలే వాళ్లకే ఇష్టంలేనిది మనకెందుకు, పూర్ ఫెలోస్ కావాలంటే ఇంకో సంబంధం చూద్దాం. మన మేమైనా కల్న కామకలు అడిగేదుందా ఏమన్నానా!' అనుకుని ఆఫీసుకెళ్లాడు.

★ ★ ★ ★ ★ ★

"ఒరే స్రుజన్! బాక్సు ఎలాగు తెచ్చుకోవు కదా! రా! అలా వెళ్లి లైట్‌గా టిఫెన్ చేసొద్దాం. నేనూ ఈ రోజు బాక్సు తేలేదు" అన్నాడు లంచ్ అవర్‌లో అతని కొలీగ్ అభిరామ్.

ఉదయం నుండీ ఏదో వెలితిగా ఫీలవుతున్న స్రుజన్‌కు అతను అలా అనగానే రిలీఫ్ అవుతూ "సరేపద!" అంటూ అతనిననుసరించాడు.

"ఏంట్రా స్రుజన్ సంబంధం కాన్సిల్ అయిందని విన్నాను" నడుస్తూ అన్నాడు అభిరామ్. వూహించని ఈ ప్రశ్నకు అతని మొహాన్ని చూస్తున్న స్రుజన్‌ను "నాకెలా తెలిసిందని అనుకుంటున్నావా? నాకెప్పుడో తెలిసి పోయింది. చూడ్రా స్రుజన్! నీ మంచికోరేవానిగా చెబుతూన్నాను వెంటనే వెళ్లి మంచి డాక్టరుకు చూపించుకో" అన్నాడు అభిరామ్ అతనివైపు జాలిగా చూస్తూ.

అతనన్న మాటలు అప్పలర్థంకాని స్రుజన్ "ఏంట్రానీవనేది?" అనడిగాడు అతని మాటలను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తూ. "ఏంట్రా ఊరంతా తెలిసినా ఇంకా ఆ దాపరికాలెందుకు? మగోడిగా పుట్టి "అది" లేదనిపించుకోవడం కంటే హీనమైన స్థితి మరొకటుంటుందా?" అన్నాడు అభిరామ్.

ఇంటి దగ్గర ఉత్తరాన్ని, అభిరామ్ మాటల్ని బట్టి అసలు విషయాన్ని ఆలస్యంగా అర్థం చేసుకున్న స్రుజన్ జీవితంలో మొట్టమొదటిసారిగ ఘోరాతిఘోరంగా ఓడిపోయిన వాడిలా ఫీలయ్యాడు.

ఉదయం నుండి జరిగిన సంఘటనలు ఒక్కొక్కటే గుర్తుకు రాసాగాయి. ఆఫీసులోకి అడుగుపెడుతూనే ఎప్పుడూ నవ్వుతూ ఆహ్వానిస్తున్నట్లుండే టైపిస్ట్ శ్రీప్రియ గత రెండు రోజులుగా తనపై ఏదో జాలిని చూపిస్తున్నట్లుగా మొహం పెట్టి చూస్తున్న దృశ్యం అతని కళ్లల్లో తిరిగింది. అలాంటివే రెండు మూడు సార్లు ఎదురయిన సంఘటనలు గుర్తుకొచ్చాయి. ఇక భరించలేనివాడిలా ఓపిక నశించినట్లే అట్నుంచటే ఇంటికెళ్లాడు.

ఇక వరుసగా అతనికి ఇంటివద్ద, ఆఫీసులో అవమానాలే ఎదురయ్యాయి. అతనిని చూసి వాళ్లంతా జాలిగా 'పాప్ బెచారా' అన్నట్లుగా చూస్తూ తీవ్రమానసిక వ్యధకు గురిచేశారు.

తనుకట్నం లేకుండా పెళ్లి చేసుకుంటానన్నందుకే ఇంత కఠిన శిక్షా!

అసలు తను ఎలాంటి పరిస్థితుల్లో కట్నం తీసుకోవద్దని నిర్ణయం తీసుకున్నాడో ఓసారి గుర్తుకు తెచ్చుకున్నాడు.

★ ★ ★ ★ ★ ★

అలవాటు ప్రకారం ఆరోజు వచ్చిన పేపర్ తిరగేస్తున్న స్రుజన్‌ను ఓ బాక్స్ ఐటమ్



ఆకర్షించింది.

"కట్నం కోసం భార్య వక్షోజాలను చెక్కిన ఘనుడు"

హైదరాబాద్, నవంబర్ 14:

"తెచ్చిన కట్నం చాలలేదని, ఇంకా తెమ్మని కోరితే కాదన్నదన్న వంకతో తన భార్య వక్షోజాలనే బ్లేడుతో చెక్కిన ఓ కిరాతకుడి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది" వళ్ళు జలదరింపజేసే ఆ మాటర్‌ను చదివిన సృజన్‌కు వాణ్ణి ముక్కలు ముక్కలుగా నరికి వేయాలనిపించింది.

అడిగినంత డబ్బు సమయానికి తేలేదని పీకలవరకూ తాగి వచ్చి కన్నూమిన్నూ గానని మైకంలో తన భార్య మర్మాంగంలోనే నిప్పులుపోసి పైసాచికానందం పొందిన ఓ నరహంతకుడి వుదంతం ఒకటి ఆలస్యంగా ఇక్కడికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

* * * * * *

ఇలాంటి వార్తలు ఎన్నో చదివిన సృజన్ మనసు స్పందించి తను పెళ్లి చేసుకుంటే నయాపైసా కట్నంలేకుండా చేసుకోవాలని గట్టి నిర్ణయానికి వచ్చాడు. అయితే ఇప్పుడు ఆ నిర్ణయమే అతని పాలిట శాపంగా పరిణమించింది. ఇలా ఆలోచిస్తూ ఆరోజు రాత్రంతా గడిపాడు.

* * * * * *

మర్నాడు—

"నీ యిష్టం సృజన్! నేను నీకు తండ్రిలాంటి వాడ్ని. కాబట్టే మరోసారి ఆలోచించుకుని చెప్పమంటున్నాను. ఉద్యోగాలంటే పడిచచ్చే ఈరోజుల్లో నెలకు రెండు వేలకుపైగా వచ్చే మంచి ఉద్యోగానికి రిజైన్ చేస్తానంటుంటే నాకే ఆశ్చర్యమనిపిస్తుంది." అన్నాడు మేనేజింగ్ డైరెక్టర్ ఆఖరిసారిగా.

"లేద్సర్ బాగా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని ఇక మాట్లాడేది ఏమీ లేనట్లుగా బయటికి నడిచాడు. ఉద్యోగానికి రిజైన్ చేసిన సృజన్‌కు ఇక ఇక్కడ వుండాలనిపించలేదు. ఎక్కడో దూరంగా వెళ్లి కొత్త జీవితాన్ని ప్రారంభిద్దామని ప్రయాణం సాగించాడు.

* * * * * *


"ఏంటి అన్నపూర్ణా ఆటు అమ్మాయికి పెళ్లి చూపులు జరుగుతుంటే" భార్య సైగతో లోపలి రూంలోకి వచ్చిన పాండు రంగారావు విసుక్కుంటూ అడిగాడు.

"నేనూ అమ్మాయి గురించే నండీ! అబ్బాయి చాలా అందగాడు పై చదవులు కూడా పూర్తి చేశానంటున్నాడు. అతనికి ఉద్యోగం లేకుంటేనేం అతనడిగిన రెండు లక్షలు ఇచ్చేస్తే ఏదో బిజినెస్ చేసుకుంటూ తన కాళ్లమీద తను నిలబడతాడు" అంది.



## కొత్త పథకం

పర్వాని పెళ్ళి చేసుకున్నా 'ఏందూ'ను అదృష్టం వరించలేదు. ఎలాగైనా నటునిగా నిల్దొక్కుకోవాలి. ఎలా? దంపతులిద్దరూ కలిసి కొత్త పథకాన్ని రూపొందించారు. ఆ పథకం ఏమిటంటే తానే హీరోగా నటిస్తూ 'ఏందూ' ఓ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. ఈ చిత్రానికి 'పర్వా' దర్శకత్వం వహిస్తోంది. తన గ్లామర్ మీదగాకపోయినా పర్వా దర్శకత్వపు గ్లామర్ మీద నటునిగా నిలబడవచ్చునన్నది ఏందూ ఆశ.




"అద్సరే! కానీ ఆ రెండు లక్షలూ ఎట్నుంచి తెమ్మంటున్నావునన్ను"

"మీరు "ఊ" అనండి చాలు. అన్నీ సవ్యంగానే జరిగిపోతాయి" అంది భర్త నొప్పించడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తూ. అతను ఇక కాదనలేకపోయాడు.

* * * * * *

"చూడబ్బాయ్ సృజన్! నీవడిగిన రెండు లక్షలూ కాదనకుండా ఇచ్చి, మాకు శక్తికి మించిన ఖర్చుతో పెళ్ళి కూడా ఘనంగానే జరిపించాం. మా చిన్నారి కావ్య చిన్నప్పట్నుంచీ గారాబంగాపెరిగింది. ఇక నీ చేతుల్లో పెడుతున్నాం. నీవే దానికి సర్వస్వం" అంటూ కూతుర్ని అశ్రుతనయనాలతో అల్లుడితోపాటు సాగనంపి హాయిగా ఊపిరిపీల్చుకున్నారు పాండురంగారావు,ఆయన భార్య అన్నపూర్ణ.

కాలచక్రం ఎవరికోసమూ ఆగదు. సృజన్ పెళ్లి జరిగి అప్పుడే అయిదు సంవత్సరాలు పూర్తయింది.

తీసుకున్న కట్నంతో బిజినెస్‌పై యుద్ధం ప్రకటించి, ఈ అయిదు సంవత్సరాల దిగ్విజయ యాత్రలో యాభైలక్షలకు పైగా సంపాదించి ఎన్నో కంపెనీలలో ఆర్థిక లావాదేవీలు కుదుర్చుకున్నాడతను.

"ఏమండీ! అర్ధరాత్రి దాటుతున్నా ఇంకా ఆ లెక్కలతోనే సరిపోతుందా?" అంది కావ్య నిష్టూరంగా. ఆమె దాదాపు గంట నుండి పడుకోకుండా అతనికోసం ఎదురుచూస్తోంది.

"అయిపోయింది కావ్యా! వచ్చేస్తున్నాను" అంటూ ఫైల్స్ పక్కకుపెట్టి బెడ్‌పైకి చేరాడు సృజన్.

"ఇప్పుడు చెప్పండి శ్రీమతిగారూ, ఏంటంటా ఇందాకట్నుంచి అదేపనిగా పిలుస్తున్నారు" అంటూ ఆమెను కౌగిలించుకోబోయాడు. "ఆ! ఆ! ఆగండాగండి!. ఏంటాతొందరా, అయిదు సంవత్సరాల గడుగ్గాయిని ప్రక్కన పెట్టుకొని కూడా కొత్త పెళ్లికొడుకులా ఏంటా కౌగిలింతలు" అంది వెనక్కి జరుగుతూ.

"కొత్త పెళ్లి కొడుకును కాకుంటే పదిమంది పిల్లలకు తండ్రినా" అంటూ మరింత ముందుకు జరిగి ఆమెను కౌగిలించుకున్నాడు.

"ఏంటీ!? పదిమంది పిల్లలకు తండ్రి కావాలనుందా ఏమిటి? ప్రభుత్వం వారి "ఒకరైతే ముద్దు రెండవవాడు వద్దు" అన్న నినాదం మనలాంటి వాళ్ల గురించేనని మరిచిపోయారా?" అంది అతని సహకరిస్తూనే

సృజన్‌కు మొదటి పెళ్లి చూపులనాటి అవమానం గుర్తుకొచ్చినట్టుంది "బోడి నినాదం, బోడి సలహా ఎవడిక్కావాలి నేనైతే వర్సగా పదిమందికి తండ్రినయ్యేదాకా విశ్రమించను" అన్నాడు. తన పని కానిస్తూనే

"అమ్మోయ్! ఏమండీ ఆ శపథమూ! మీకు "ఆ" ఓపికున్నా నాకు మాత్రం లేదుబాబూ" అంది.

ఇక మాటలతో టైమ్‌వేస్ట్ అనుకున్నట్లున్నాడు సృజన్. చేతులకు పనిచెప్పి తన ఫోటితో ఆమె పెదాలను గట్టిగా మూసేశాడు. క్రమంగా అక్కడి వాతావరణం వేడెక్కసాగింది.

తను కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకుని సమాజాన్ని ఉద్ధరిద్దామనుకున్న సృజన్ సమాజం చేత తనే మార్చబడ్డాడు.